ప్రజాశక్తి

మంగళవారం 4 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సంక్షోభంలో చెరకు సాగు

- ఉయ్యూరు ఫ్యాక్టరీ మనుగడపై సందేహాలు
- భారీగా తగ్గిన క్రషింగ్
- రిటైరైన ఉద్యోగుల స్థానంలో భర్తీ నిలిపివేత

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మా పాలనా విధానాలతోనే వ్యవసాయం, పరిశ్రమలు వృద్ధి చెందుతాయని గొప్పలు చెప్పుకునే పాలకుల కళ్లెదుటే చెరకు సాగు, చక్కర ఫ్యాక్టరీలు సంక్షోభంలో పడుతున్నా నోరు మెదపడం లేదు. సంక్షోభాన్ని నివారించే ప్రయత్నమూ చేయడం లేదు. ఈ క్రమంలోనే కృష్ణాజిల్లాలోని ఓ చక్కర ఫ్యాక్టరీ మనుగడపైన, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల ఉపాధిపైన ప్రభావం పడుతోంది.

ఉయ్యూరులోని కెసిపి చక్కర కర్మాగారంలో 2024-25 చెరకు క్రషింగ్ సీజన్ ముగిసింది. ఈ సీజన్లో ఫ్యాక్టరీ పరిధిలో 7,700 ఎకరాల్లో పంట సాగవ్వగా, 2 లక్షల 64 వేల టన్నుల చెరకు క్రషింగ్ చేశారు. సగటు దిగుబడి ఎకరాకు 34 టన్నులుగా ఉంది. గత సీజన్‌లో 8,700 ఎకరాల్లో పంట సాగవ్వగా, 4 లక్షల 32 వేల టన్నుల చెరకు ఫ్యాక్టరీలో క్రషింగ్ జరిగింది. సగటు దిగుబడి ఎకరాకు 38 టన్నులుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈ సీజన్‌లో వెయ్యి ఎకరాల్లో చెరకు సాగు క్షీణించింది. వరదలు, వర్షాలు అధికంగా ఉండటంతో సగటున ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి తగ్గింది. మొత్తంగా ప్రస్తుత సీజన్‌లో లక్షా 68 వేల టన్నుల దిగుబడి తగ్గిపోయింది.

ఫ్యాక్టరీ మనుగడుపైన సందేహాలు

చక్కర ఫ్యాక్టరీ కనీస నిర్వహణకు 135 రోజులు గానుగాడాలి. (మిగతా 2లో)

బాల్య వివాహ రహిత సమాజానికి కృషి

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

బాల్య వివాహ రహిత సమాజం కోసం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరముందని, బాల్య వివాహాల దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా విజయవాడ సివిల్ కోర్టు సమీపంలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, చిల్డ్రన్ హోమ్ ప్రాంగణంలో బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సిగ్నేచర్ క్యాంపయిన్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం అనేది ఓ సాంఘిక దురాచారమని, అది బాలికలను విద్య, ఆరోగ్యం, అభివద్ధికి ఆటంకం కలిగించడమే కాకుండా బంగారు భవిష్యత్తును దూరం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సమాజంలోని ప్రతిఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వీలైనంత మేర ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చేసిన చట్టాలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల పటిష్ట అమల్లో మహిళాభివద్ధి, విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యమిస్తూ.. ఆర్థికంతో పాటు అన్ని రంగాల్లోనూ సాధికారత దిశగా నడిపించేందుకు చేయిపట్టి చేయూతనివ్వాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి డి.శ్రీలక్ష్మి, నోడల్ అధికారి సీహెచ్ సాయిగీత, సీడీపీవోలు జ్యోత్స్న, జి.మంగమ్మ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.రాజరాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఆధిక్యంలో ఆలపాటి

- కొనసాగుతున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు
- నేడు తుది ఫలితం వెలువడే అవకాశం
- 23 మందికి కనీస ఓట్లు దక్కని వైనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతోంది. ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం నుండి స్థానిక ఎసి కళాశాలలో నిర్వహిస్తున్నారు. రాత్రి 10.30 గంటలకు నాలుగు రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయింది. మొత్తం (మిగతా 2లో)

రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

రౌండ్	టిడిపికూటమి	పిడిఎఫ్	చెల్లని ఓట్లు	లెక్కించినవి	ఇతరులు
మొదటి	17,194	7,214	3,070	28,312	834
రెండో	17,527	6,742	3,005	28,000	726
మూడో	16,722	7,404	2,978	27,993	889
నాలుగు	16,236	7,828	3,035	27,992	893

4-3-2025 మంగళవారం

ఇఫ్తార్ సాయంత్రం : 6.20

5-03-2025 బుధవారం

సహర్ (ఉదయం) : 5.05

ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధిపై చర్చలు

ఎంపి శివనాథ్‌ను కలిసిన పారిశ్రామికవేత్తలు

ప్రజాశక్తి-విజయవాడ : ఆటోమొబైల్ రంగంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన సదుపాయాలు, ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలు, కొనసాగుతున్న పరిశ్రమలకు అందించాల్సిన చేయూత గురించి ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలు సోమవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)తో చర్చించారు. ఎపిఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ పారిశ్రామిక వేత్తలు, ఇతర పారిశ్రామికవేత్తలు గురునానక్ కాలనీలోని ఎంపి కార్యాలయంలో ఎంపిని కలిశారు. జిఒ నెంబరు 5, 6 కారణంగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఆటోమొబైల్ రంగంలోని పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ రంగంలోని ఉపాధి పెంపుదలకు విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన సంస్కరణలు గురించి ఎఫ్టానిక్స్ సిఇఒ రామకష్ణ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాయన వెంకటరావు, అధ్యక్షులు దోనేపూడి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.రామచంద్రరావు, జెఆర్‌డి టాటా ఇండస్ట్రీస్ ఎస్టేట్ సొసౌటీ చైర్మన్ వినోద్ బాబు, విజయవాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ కార్యదర్శి టి.నాగేశ్వరరావు, పారిశ్రామికవేత్తలు జి.సాంబశివరావు, రవి కుమార్, టి.పార్థసారధి, జి.శ్రీనివాస్, సత్యానారాయణ, రామకృష్ణ, అమరనాథ్ మంగం, చిరంజీవి, శ్రీరామ్, రామ కుమార్, కె.విశ్వప్రసాద్, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్ పాల్గొన్నారు.

ఎంపి కేశినేని శివనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న పారిశ్రామికవేత్తలు

సీనియర్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఇంటర్ ద్వితీయ సమత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 103 పరీక్షా కేంద్రాల్లో 37,979 మందికిగాను 37,744 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 235 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ విద్యార్థులు 1083 మందికిగాను 1022 మంది పరీక్షలు రాశారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు ఫ్లయింగ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను పరీక్షల నిర్వహణకు ఏర్పాటుచేశారు. పరీక్షల ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఇంటర్మీడియట్ బోర్డు అధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

సంక్షోభంలో చెరకు సాగు

ఉయ్యూరు చక్కర కర్మాగారం సామర్థ్యానికి అనుగుణంగా క్రషింగ్ జరగడానికి సగటున రోజుకు 6 వేల టన్నుల చొప్పున సీజన్ మొత్తానికి 8 లక్షల 10 వేల టన్నులు చెరకు అవసరం ఉంటుంది. రెండేళ్లుగా సగం సామర్థ్యంతోనే పనిచేస్తోంది. ఈ ఏడాది చెరకు ఉత్పత్తి మూడో వంతుకు పడిపోయింది. చెరకు సాగు విస్తీర్ణం తగ్గిపోయిందనే కారణాన్ని చూపుతూ 2020లో కెసిపి సంస్థ చల్లపల్లి లక్ష్మీపురం ఫ్యాక్టరీని మూసేసింది. దీనికి ముందే హనుమాన్ జంక్షన్ ఫ్యాక్టరీని 2014లో మూతేశారు. ప్రస్తుత సీజన్లో 2024 డిసెంబర్ 14న మొదలైన క్రషింగ్‌ను చెరుకు దిగుబడి తగ్గిపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 24న నిలిపివేశారు. అంటే కేవలం 69 రోజుల్లోనే క్రషింగ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ నిర్వహణ మనుగడపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పరిస్థితి ఉపాధిపైనా ప్రభావం చూపుతోంది. గత కొన్నేళ్లుగా ఫ్యాక్టరీలో రిటైరైన ఉద్యోగుల స్థానంలో కొత్త ఉద్యోగులను భర్తీ చేయడంలేదు.

భారీగా పెరిగిన పెట్టుబడి

కృష్ణాజిల్లాలోని వ్యవసాయ భూముల్లో 75 శాతం విస్తీర్ణాన్ని కౌలు రైతులు సాగు చేస్తున్నారు. చెరకు సాగు పెట్టుబడి వ్యయం ఎకరాకు రూ.1.30 లక్షలవుతోంది. కౌలు రైతులకు పంట పెట్టుబడి సమకూర్చుకోవడం సమస్యగా మారింది. పండిన పంటలో కనీసం 12 టన్నుల నుంచి 17 టన్నుల వరకు భూ యజమానికి కౌలు కింద చెల్లించాల్సి వస్తోంది. అధిక వర్షాలు కురిసిన పరిస్థితుల్లో ఎకరాకు 30 టన్నులు దిగుబడులు రావడం కష్టంగా మారుతోంది. ప్రోత్సాహాలతో కలిపి కెసిపి యాజమాన్యం టన్నుకు రూ.3,576 ఇచ్చినా కౌలు రైతులకు గిట్టుబాటుకాని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో చెరకు పంట సాగుకు కౌలు రైతులు మొగ్గు చూపడం లేదు. ఈనేపథ్యంలో ప్రభుత్వాలు స్పందించి చెరకు సాగుకు రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధర అందించడంతోపాటు పలు రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాల్సి ఉంది. అప్పుడే ఫ్యాక్టరీ మనుగడ సాగించడం సాధ్యమవుతుందని రైతులు చెబుతున్నారు.

ఆధిక్యంలో ఆలపాటి

9 రౌండ్లలో లెక్కింపు చేపట్టారు. మొదటి నాలుగు రౌండ్ల లెక్కింపులో టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధిక్యతలో ఉన్నారు. తన సమీప ప్రత్యర్థి, పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుపై ఆయన 38,491 ఓట్ల ఆధిక్యతతో ఉన్నారు. మొదటి రౌండ్ నుంచీ ఆలపాటి ఆధిక్యత కొనసాగుతోంది. నాలుగు రౌండ్లు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి ఆలపాటి 38,491 ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు. నాలుగు రౌండ్లలో ఆయనకు 67,679 ఓట్లు రాగా, లక్ష్మణరావుకు 29,188 ఓట్లు వచ్చాయి. ఒక్కో రౌండ్లో 28 టేబుళ్లకు 28 వేల ఓట్ల చొప్పున లెక్కిస్తున్నారు. ప్రతి రౌండ్లో సగటున 10 శాతం ఓట్లు చెల్లకుండా పోయాయి. మంగళవారం ఉదయం వరకు ఓట్ల లెక్కింపు కొనసాగే అవకాశం ఉంది. నాలుగు రౌండ్లలో 1,12,297 ఓట్ల లెక్కింపు జరిగింది. 12,088 ఓట్లు చెల్లలేదు. తొలుత ఎన్నికల అధికారి నాగలక్ష్మీ, పరిశీలకులు కరుణ పర్యవేక్షణలో బ్యాలెట్ బాక్సులను తెరిచారు. మొత్తం ఓట్లను 50 చొప్పున కట్టలుగా కట్టి, ఆ తర్వాత లెక్కింపు ప్రారంభించారు. కౌంటింగ్ హాలుల్లో పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు, టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. మొత్తంగా టిడిపి కూటమి, పిడిఎఫ్ అభ్యర్థులకు తప్ప మిగతా అభ్యర్థులెవరికీ నాలుగు రౌండ్లలో కలిపి కనీసం వెయ్యి ఓట్లు కూడా రాలేదు. వీరంతా డిపాజిట్లు కోల్పోయే అవకాశం ఉంది. మొత్తం 2,41,502 ఓట్లు పోలయ్యాయి. నిబంధనలు ప్రకారం 50 శాతం కన్నా ఒక్క ఓటు అదనంగా వచ్చే వరకు విజేతను ప్రకటించే అవకాశం లేదు. 1,20,752 ఓట్లు వస్తే మొదటి ప్రాధాన్యతతో గెలుపొందినట్టు ప్రకటిస్తారు.

సిపిని కలిసిన ప్రొబేషనరీ ఎస్ఐలు

ప్రజాశక్తి-విజయవాడ : నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబును సోమవారం ఎన్‌టిఆర్ జిల్లాకు కేటాయించబడిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం 56 మంది ప్రొబేషనరీ ఎస్ఐలు నగరంలోని పోలీసు కమిషనర్ కార్యలయంలో సిపిని కలిశారు. వారిని సిపి అభినందించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ బాధితులకు న్యాయం, నిందితులకు శిక్షలు కల్పించేలా పని చేయాలని సూచించారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమి షాలి, తిరుమలేశ్వర రెడ్డి, కెజివి సరిత, ఎబిటిఎస్ ఉదయారాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, గుణ్ణం రామకష్ణ, ఎఆర్ ఎసిపి డి.ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే వినికిడి సమస్యను గుర్తించాలి

ప్రజాశక్తి-విజయవాడ: చిన్న పిల్లల్లో వినికిడి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వారి ఆరోగ్యకర జీవితానికి మంచి పునాది వేయొచ్చని.. చెవి సంరక్షణ, వినికిడి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలోచనా విధానాన్ని మార్చుకొని.. చెవి సంరక్షణ, వినికిడి ఆరోగ్యంపై సాధికారత సాధిద్దాం.. ఇతి వృత్తంతో ఈ ఏడాది ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని, చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే తొలిదశలోనే వినికిడి లోపాలు గుర్తించి, సరైన వైద్యం అందించడం ద్వారా లోపాలను తొలగించ వచ్చన్నారు. వినికిడి సమస్యలకు కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, డాక్టర్ మాధవి నాయుడు, ఎల్‌డీఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.

ప్రకటన

చల్లపల్లి మండలం చల్లపల్లి కాపురస్తులు ఘంట హరినాథ బాబు సన్ ఆఫ్ వెంకయ్య తెలియజేయునది ఏమనగా..

ఘంట హరినాథ బాబు అను నేను తేదీ 6-6-2023 తేదీన 50 రూపాయల విలువ చేసే స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి ఉన్నాను. సంతకం చేసిన సదరు స్టాంపు పేపర్ ఘంటసాల మండలం యండకుదురు గ్రామ పరిసరాలలో 25-02-2025 న బండిమీద వెళుతూ ఉండంగా పడిపోయినవి కావున అ స్టాంప్ పేపర్ల గురించి వెతికినను కనబడలేదు. పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా స్టాంప్ పేపర్లు దొరికిన యెడల ఫోన్ నెంబర్:9966460753 తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేనియెడల ఆ స్టాంపు పేపర్లను ఏవిధంగానైనా దుర్వినియోగం చేసినను నేను తీసుకునే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులకుదురని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను.

ఇట్లు
ఘంట హరినాథ బాబు
మునుసూపు స్ట్రీట్ చల్లపల్లి
పిన్: 521126

ప్రకటన

చల్లపల్లి మండలం చల్లపల్లి కాపురస్తులు బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి వైఫ్ ఆఫ్ మురళీకృష్ణ తెలియజేయునది ఏమనగా..

బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి అను నేను తేదీ 6-6-2023 తేదీన 50 రూపాయల విలువ చేసే స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి ఉన్నాను. సంతకం చేసిన సదరు స్టాంపు పేపర్ ఘంటసాల మండలం యండకుదురు గ్రామ పరిసరాలలో 25-02-2025 న బండిమీద వెళుతూ ఉండంగా పడిపోయినవి కావున అ స్టాంప్ పేపర్ల గురించి వెతికినను కనబడలేదు. పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా స్టాంప్ పేపర్లు దొరికిన యెడల ఫోన్ నెంబర్:9966460753 తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేనియెడల ఆ స్టాంపు పేపర్లను ఏవిధంగానైనా దుర్వినియోగం చేసినను నేను తీసుకునే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులకుదురని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను.

ఇట్లు
బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి
మునసూపు స్ట్రీట్ చల్లపల్లి
పిన్: 521126

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 84 of 2023

Between:- M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali .... Disputant
and
Mr. J. Subba Rao and Others .... Opponents

OPPONENT -1 Mr. Jonnadula Subba Rao, S/o Venkata Siva Rama Rao, Sr. Assistant, Loco Pilot, Staff No. 2441GI32436, 0/o the CCC/TRSO/CC LOBBY, P F No's 6 & 7, S C Railway, Vijayawada, Krishna Dist.

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.3,50,145.00 for notice of you that you are here required to appear before the Deputy Registrar of Chits, Guntur on 11 - 03 - 2025. 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
B.M.S.D. PRASAD
ADVOCATE, TENALI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 83 of 2023

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali ....Disputant
and
Mr. Sk. Abdul Jameer and others .....Opponents

OPPONENT -3
Mr. Kunchala Naga Vardhan Reddy, S/o Nagi Reddy, Prop: M/s Anjana Jewellers, D No. 16-3-37-6
New Sharoff Bazar, Bapatla Po & Mdl., Guntur Dist,

OPPONENT - 7
Mr. Chidipudi Narasa Reddy, S/o Singa Reddy, Sec. Grade Teacher, MPP School, Peddapallepalem of Karedu Ulavapadu Mdl., Krishna Dist,

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.3,75,854.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 11-03-2025 at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
B.M.S.D. PRASAD
ADVOCATE, TENALI

IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT AT :: L.B.NAGAR
I.A.NO. 541 OF 2019
IN
O.S.NO. 802 OF 2018

Between:
P. Sathi Reddy and others
...Petitioners/Plaintiffs
AND
Ch. Srinivasa Prasad Rao and others
... Respondents/Defendants

To
Smt. G. VenkataLaxmi, W/o. VenkataSeetharam, D/o. Ch. Venkataramana Rao, aged about 52 years, Occ: Housewire, R/o. H.No.4-61, Kondaparva, Vissannapet, Krishna District 521 215, Andhra Pradesh.
... Proposed Respondent/ Defendant No.6

Take notice that the plaintiff filed the above suit for specific performance of an agreement of sale, dt.14.03.1999 in respect of the suit schedule property therein against the defendants and this Hon'ble Court was pleased to order for steps by way of publication for your appearance before the above Court on 13.03.2025 at 10.30 a.m. either in person or through an authorized Advocate and answer the claim of the plaintiff, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
M. KRISHNA RAO
T. SATYANARAYANA ADVOCATES.
Plot No.A-34, Sainath Colony, Vanasthalipuram, Hyderabad-500 006, Telangana State.
(M) 9989894094

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గొల్లపూడి గ్రామంలోని కామన్ స్థలమునకు చుట్టు ప్రీకాస్ట్ గోడ నిర్మాణం మరియు గేటు ఏర్పాటు చేయుటకు రన్నింగ్ మీటర్ చొప్పున టెండరు అన్ని రకాలకు సంబంధించినవి రేటు వివరాలతో ది. 12-3-2025వ తేదీ సాయంత్రం 4 గం.ల లోపు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శికి ఫైలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర అంశములు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

సం/- ఎం.స్వరూపరాణి,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గొల్లపూడి.

గ్రామ పంచాయితీ కార్యాలయము - మోటూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. **16/2025** తేది: **03.03.2025**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, మోటూరు గ్రామ పంచాయతీకి 2025-2026 సంవత్సరమునకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలు కాంట్రాక్టు లేబరు పనులు చేయుటకు ది: 12-03-2026 బుధవారం మధ్యాహ్నం 12-00 గంటలకు వరకు మోటూరు గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు నిర్వహించబడును. తదుపరి అప్పటి టెండరు దారుల సమక్షములో మధ్యాహ్నం 1-00 గులకు సీల్డు టెండరుదార్ల తెరువబడును. మిగిలిన వివరములను ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ - 2 వ్యక్తులు	రూ. 5000/-లు
2.	స్వీపర్(పారిశుధ్య) పనులు నిర్వహణకు- 4 వ్యక్తులు	రూ. 5000/-లు
3.	వీధి దీపముల నిర్వహణ పనుల నిమిత్తం- 1 వ్యక్తి	రూ. 5000/-లు

నోట్:- 1.ధరావత్ గానిహామి పత్రము గాని జతపరచవలెను
2.నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
3.గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// కురగంటి పద్మ
సర్పంచ్
గ్రామ పంచాయతీ, మోటూరు

సం// పి. జనార్ధనరావు,యం.ఎ
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, మోటూరు

గ్రామ పంచాయతీ కార్యాలయం, లింగాలపాడు
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

ఆర్ఓసి నెం. **టెండరు ప్రకటన** తేదీ : **03.3.2025**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం, లింగాలపాడు గ్రామ పంచాయతీ సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 06-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మధ్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 3.00 ని. లకు హాజరైన టెంజరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్కరించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

కాల పరిమితి 01-04-2025 నుండి 31-3-2026 వరకు

వ.నెం.	పని పేరు	ధరావత్తు
1.	వీధిలైట్ల నిర్వహణ, నిచ్చెన మోతకు ఒకరు (1)	రూ.1,000-00
2.	మంచినీటి పైపులైన్ల నిర్వహణ, మరమ్మతులకు ఒకరు (1)	రూ.1.000-00
3.	నూతన గ్రామసచివాలయం స్వీపరు ఒకరు (1)	రూ.1,000-00

సం॥ బొల్లినేని పద్మజ,
సర్పంచ్, లింగాలపాడు
నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

సం॥ కె.సీతారామిరెడ్డి
పంచాయతీ కార్యదర్శి, లింగాలపాడు
నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దోమల వ్యాప్తి, నీటి కాలుష్యం కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో ఆయన జిల్లాలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్య, మున్సిపల్, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పంచాయతీరాజ్, బీసీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తి వల్ల డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి కాలుష్యంతో వ్యాప్తి చెందే డయేరియా, కలరా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దీనికోసం ముందుగా డిఎం అండ్ హెచ్ ఓ అధికారితో కూడిన జిల్లాస్థాయి కమిటీ, అదేవిధంగా డిపిఒ, ఆర్డబ్ల్యూఎస్, డీఈవో, ఐసిడిఎస్ పిడి, మున్సిపల్ కమిషనర్లు, వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులతో కూడిన మండల, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి పనిచేయాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని డ్రైనేజీలలో మురుగునీరు సాఫీగా పారే విధంగా పూడికతీత, మరమ్మతులు చేపట్టాలన్నారు. పాత టైర్లు, పారేసిన కొబ్బరి చిప్పలు, మురికి గుంటలు ఉండే చోట్ల నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, విధిగా దోమల నివారణకు మందు పిచికారి చేయాలని సూచించారు. లీకైన తాగునీటి పైపులను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను నిత్యం శుభ్రపరచి క్లోరినేషన్, బ్లీచింగ్ చేయాలని సూచించారు. గ్రామాలలో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్ ఎల్ హెచ్ పీ లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, నీరు కలుషితమైనట్లు గుర్తిస్తే వెంటనే పైఅధికారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో కాచి మరిగించిన నీటిని మాత్రమే పిల్లలకు అందించాలని, వాటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ట, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజన్, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, డిపిఒ జె అరుణ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన కంకిపాడు మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంకిపాడు మండలం శరత్చంద్ర ఐఎఎస్ అకాడమీ వద్ద పెనమలూరు మం డలం తాడిగడప శ్రీనగర్‌కు చెందిన సింగంపల్లి సాయి అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఉయ్యూరు వైపు నుండి విజయవాడ వైపు వెళ్లే కారు వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో అతడి తలకు గాయమైన అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన కారుడ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.

రిటైర్డ్ తహశీల్దార్ మృతి

ప్రజాశక్తి-గన్నవరం : ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ గన్నవరం తాలూకా యూనిట్ మాజీ కార్యదర్శి, విశ్రాంత తహశీల్దారు పెసరమిల్లి రాబర్ట్ క్లైవ్ (76) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు ఆదివారం రాత్రి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం ఆర్ఐ, డీటీ, తహశీల్దారుగా ఆయన సేవలం దించారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్లో 1990 నుండి 2002 వరకు గన్నవరం తాలూకా యూనిట్ కార్యదర్శిగా వరుసగా నాలుగు సార్లు రాబర్ట్ క్లైవ్ ఎన్నికయ్యారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన ఆయన మంచి గుర్తింపు సాధించారు. రాబర్ట్ క్లైవ్ అకాల మతి పట్ల సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, గుండిమెడ ఉదయ భాస్కరరావు, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు ప్రగాఢ సంతాపం తెలిపారు.

రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రభుత్వ ,ప్రభుత్వేతర సంస్థలచే నడుపబడుతున్న బాలల సంరక్షణ కేంద్రాలు బాలల న్యాయ (జువెనైల్ జస్టిస్) చట్టం 2015 లోని సెక్షన్ 41 క్రింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు శ్రీ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో ఆయా బాలల సంరక్షణ కేంద్రాల యాజమాన్యాలను కోరారు. ఇందుకొరకై ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. కొంతమంది బాల సంరక్షణ కేంద్రాల యాజమాన్యాలు రిజిస్ట్రేషన్ కు సంబంధించి ప్రకటన తమ దష్టికి రానందున రిజిస్ట్రేషన్ కొరకు మరికొంత సమయం ఇవ్వవల సిందిగా కోరారని వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. ఆయా సంస్థల యాజమాన్యాలు విజ్ఞాపనల మేరకు రిజిస్ట్రేషన్ కొరకు మార్చి 10వ తేదీ వరకూ దరఖాస్తులు సమర్పించుకోవడానికి సమయం పొడిగించామని చెప్పారు. పిల్లల రక్షణ సంరక్షణ కొరకు నడపబడుతూ ఇప్పటివరకూ రిజిస్ట్రేషన్ చేసుకొని సంస్థలు బాలల న్యాయ చట్టం 2015 ననుసరించి సెక్షన్ 41 క్రింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు ఫారం ఇతర సమాచారం ను వెబ్ సైట్ నుండి పొందవలెనని ఆయన చెప్పారు. మార్చి 10, 2025వ తేదీ తర్వాత రిజిస్ట్రేషన్ పొందకుండా బాలల సంరక్షణ కేంద్రాలు నడుపబడినట్లైతే అటువంటి వ్యక్తులపై, సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రపంచ శ్రవణ దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయితీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం స్కూల్ పిల్లలకు వినికిడి లోపం వలన వచ్చే సమస్యలు, లోపాలను ఎలా గుర్తించాలి అని దానిపై వివరించారు. ఈ సందర్భంగా ఈఎన్‌టి స్పెషలిస్టుల విభాగం వారు పిల్లలు అందరికీ ఆడియో మెట్రిక్ పరీక్షలు నిర్వహించి ఎస్ఎ డ్రైటింగ్,క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమబిందు, తారక్, తాళ్లపాలెం మెడికల్ ఆఫీసర్ డా .జి సాయి సుస్వర్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : ఉప్పులూరుకు చెందిన వెంగళ సీతారామయ్య రాఘవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు డాక్టర్ వెంగళ శివశంకర్ రావు, సత్యనారాయణమ్మ ఉప్పులూరు ఆర్‌సిఎం స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పలకలు జామెంటరీ బాక్స్ లు, పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పి హెచ్ సి మాజీ చైర్మన్ పడవల మధుసూదన రావు, ఎక్స్ ఎంపీటీసీ పడవల వెంకట రమణమ్మ, గ్రామ ఉపసర్పంచ్ బొడ్డు నాగమల్లేశ్వరరావు ,బిట్ర అశోక్, బండారు మురళి, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న పాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలోని తీర ప్రాంతమైన నాగాయలంక కోడూరు మండలాల్లోని సముద్రపు నీరు చొచ్చుకు రాకుండా అవుట్ ఫాల్ స్లూయిజులు నిర్మించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అసెంబ్లీలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. తాను గతంలో టిడిపిలో చేరే సమయంలో కృష్ణా డెల్టాను కాపాడతానని చంద్రబాబు హామీ ఇచ్చారని, అందుకు అనుకూలంగా పట్టిసీమను నిర్మించి డెల్టా రైతాంగానికి అండగా నిలిచారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోనూ వారంవారం సమీక్షలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగవంతంగా జరిగిందని, కూటమి ప్రభుత్వంలో పోలవరం నిర్మాణం పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

బాలాయోగి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

జిఎంసి బాలయోగికి ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : లోక్‌సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతిని సోమవారం అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయోగి చిత్రపటానికి టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్, నీల మనోహర్, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేలా కృషి : కలెక్టర్

వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా స్వచ్ఛ జిల్లా దిశగా తీర్చిదిద్దేందుకు అధికారులం దరూ అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలక్టర్ డికె.బాలాజీ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో తడి పొడి చెత్త సేకరణ, ఎమ్మెన్ఎంతు సర్వే పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తడి పొడి చెత్త సేకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకా కొంతమంది తడి పొడి చెత్తను వేరు వేరుగా కాకుండా కలిపే ఇస్తున్నారని, దీనిపై పారిశుద్ధ్య సిబ్బందికి కూడా అవగాహన లేనట్లుగా కనిపిస్తోందని, ప్రజలతోపాటు సిబ్బందికి తగిన అవగాహన కల్పించాలన్నారు. తాను నగరంతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాలలో తడి పొడి చెత్త సేకరణపై ఆకస్మిక తనిఖీలు చేపట్టినప్పుడు మాత్రమే అధికారులు, పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్పందిస్తున్నారని, మిగతా సమయాలలో దష్టి పెట్టడం లేదన్నారు. ఈ పద్ధతిని విడనాడి అంకిత భావంతో పని చేయాలన్నారు.అలాగే ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిపై ఆయన మున్సిపాలిటీలు, మండలాల వారీగా సమీక్షిస్తూ, వ్యాపార యజమానుల చిరునామాలను గుర్తించేందుకు విద్యుత్ శాఖ ద్వారా జియో కోఆర్డినేట్ పరికరాలను సిబ్బందికి అందించినప్పటికీ సర్వేను ముందుకు తీసుకువెళ్లడంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు శ్రద్ధ పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో సరైన ప్రణాళికతో ముందుకు సాగి సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

వర్లకు ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-పమిడి ముక్కల : పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా పమిడిముక్కల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, లింగమనేని బాబురావు, కొల్లిపర బాబి, గంటా సురేష్ తదితరులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మహిళలు, అంగన్వాడీలు

బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కొండపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం మహిళలు, ఆడపిల్లలకు బాల్య వివాహ నిషేధ చట్టం, దాని ప్రాముఖ్యత గురించి ఏయే సెక్షన్స్‌లో కేసు చట్టం ప్రకారం నమోదు చేస్తారో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలికల తండ్రులతో సంతకాల సేకరణ, బాలికల పేరు మీద మొక్కలు నాటడం, బాల్య వివాహం చేయమని ప్రతిజ్ఞ చేయించటం, కొండపల్లిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ జి.రమాదేవి కొండపల్లి కుమ్మరి బజారు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత అంగన్వాడీ హెల్పర్ ప్రియదర్శిని మహిళలు పాల్గొన్నారు.

సరికొత్త డిజైన్‌తో సామ్‌సంగ్ గెలాక్సీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, పలు విభాగాల్లో అత్యున్నత ఫీచర్లతో రెండు మాన్స్టర్ పరికరాలైన గెలాక్సీ ఎం16 5జీ, గెలాక్సీ ఎం06 5జీలను విడుదల చేస్తున్నట్లు సంస్థ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత ప్రజాదరణ పొందిన గెలాక్సీ ఎం సిరీస్‌కు తాజా చేర్పులు శైలి, అత్యాధునిక ఆవిష్కరణల ఆకట్టుకునే కలయికను అందిస్తాయన్నారు. ఎం16 5జీ, గెలాక్సీ ఎం06 5జీ ఎం సిరీస్ జంట వారసత్వాలు మాన్స్టర్ ఆవిష్కరణలు, పనితీరుతో వస్తాయని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీ కేంద్రంలో పలు కార్యక్రమాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని గండేపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. మొక్కలు నాటడంతో పాటు బాల్య వివాహాలపై సంతకాల సేకరణ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలకు మొక్కలు పంపిణీ చేశారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, ఫోక్సో యాక్ట్, వంటి విషయాలపై లీగల్ కం ప్రొహిబిషన్ కట్ట కిరణ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ కరిమున్నీసా ఇతర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :
పట్టణంలోని ఛత్రపతి శివాజీ చౌరస్తా సమీపంలో సోమవారం అపస్మారకస్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి కింద పడిపోయి ఉండటంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సదరు వ్యక్తిని గుర్తించవలసి ఉంది. ఈ వ్యక్తిని గుర్తించిన వారు సమాచారాన్ని అందించాలని పోలీసులు కోరారు. సారాయి తయారీకి అవసరమైన సామాన్లు స్వాధీనపరచుకున్నట్లు అధికారులు వివరించారు.

టెన్త్ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మార్చి 2025 ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు సోమవారం మధ్యాహ్నం నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల, మార్చి - 2025 హాల్ టిక్కెట్లను వాట్సాప్ - మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునేలా తొలిసారిగా ప్రక్రియ ప్రారంభించామన్నారు.

వాట్సాప్ లో ఇలా డౌన్లోడ్ చేసుకోవచ్చు : అభ్యర్థులు వారి వాట్సాప్ ద్వారా 9552300009కి Hi అనే సందేశాన్ని పంపాలి. Choose Service లేదా 'సేవను ఎంచుకోండి'పై క్లిక్ చేయాలి. తర్వాత Education Services లేదా 'విద్యా సేవలు'ని ఎంచుకోవాలి. తర్వాత SSC Hall Ticketని ఎంచుకోవాలి. తర్వాత విద్యార్థి 'Application

వాట్సప్ ద్వారా డౌన్లోడ్‌కు అవకాశం

Number/Child ID పుట్టిన తేదీని నమోదు చేసి, స్ట్రీమ్‌ను ఎంచుకుని, మీ వాట్సాప్ నెంబర్‌లో మీ హాల్ టికెట్‌ను స్వీకరించడానికి Confirmపై క్లిక్ చేయాలి. తర్వాత వివరాలు సరి చూసుకోవాలి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాల్ టికెట్‌లో విద్యార్థుల వివరాలైన పేరు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫొటో, సంతకం, సబ్జెక్టులు మొదలైనవన్నీ పూర్తిగా సరిచూడాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అభ్యర్థి వివరాల్లో సబ్జెక్ట్ సరిపోలకపోతే, సంబంధిత ప్రధానోపాధ్యాయులు వెంటనే dir_govexams@yahoo.com లేదా dir_govexams@apschooledu.in ఇమెయిల్ ద్వారా దిగువ సంతకం చేసినవారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.

'నో హెల్మెట్ నో ఎంట్రీ' ఫ్లెక్సీల ఏర్పాటు

ప్రజాశక్తి - కంచికచర్ల : హెల్మెట్ లేకుండా రహదారులపై ప్రయాణాలు కొనసాగిస్తే నిర్మాణాలు తప్పవని నందిగామ రూరల్ సిఐ డి.చవాన్ హెచ్చరించారు. కంచికచర్ల మండలం కీసర గ్రామంలోని జాతీయ రహదారి కంచికచర్ల పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో నో హెల్మెట్...నో ఎంట్రీ ఫ్లెక్సీని నందిగామ రూరల్ సీఐ చవాన్, కంచికచర్ల ఎస్ఐ బోనగిరి రాజులు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ డి. చవాన్ మాట్లాడుతూ విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఎసిపి ఆధ్వర్యంలో 'హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి మీమీ కుటుంబాన్ని రక్షించుకోండి నో హెల్మెట్ నో ఎంట్రీ' అనే స్లోగన్‌తో ఫ్లెక్సీలను కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి

నో ఎంట్రీ పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పోలీసులు

వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, వేగం కన్న ప్రాణం మిన్న అనే విషయాన్ని మర్చిపోవద్దని సీఐ చవాన్ కోరారు. నూతన చట్టం ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కంచికచర్ల ఎస్ఐ బోనగిరి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపల్లి బొమ్మలను పరిశీలించిన అజయ్ జైన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎపి టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అజయ్ జైన్ కొండపల్లిలోని బొమ్మల కాలనీ, బొమ్మలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం, ఆదివారాల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో కొండపల్లి బొమ్మల్ని కూడా చూపించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. టూరిజం శాఖ సంబంధించి కొండపల్లి బొమ్మల ప్రత్యేకతలను ప్రజలకు వివరించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకుల కోసం వాళ్లు చూసే విధంగా టూరిజం ప్యాకేజీలో అమరావతితో పాటు దుర్గా టెంపుల్, కొండపల్లి ఖిల్లా, కొండపల్లి బొమ్మలు, వాటర్ ఫాల్స్ చూపించే ప్రయత్నం చేస్తున్నామని పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ కమిషనర్

మాట్లాడుతున్న అజయ్ జైన్

రమ్య కీర్తన, జనసేన పార్టీ అధికార ప్రతినిధి అక్కల గాంధీ, కొండపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, ఏపీ టూరిజం శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు కంచికచర్ల మండలంలో సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కంచికచర్ల మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇమాక్యులేట్ కాలేజ్, అక్షర జూనియర్ కాలేజ్, కీసరలోని బిజెటి కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 172 మంది విద్యార్థులకు గానూ 155 మంది విద్యార్థులు హాజరు కాగా 17 మంది గైర్హాజరయ్యారు. ఇమాక్యులేట్ జూనియర్ కళాశాలలో 201 మందికి, 197 మంది, కీసర బిజెటి కళాశాలలో 209 మందికి 202 మంది, శ్రీ అక్షర జూనియర్ కళాశాలలో 227 మందికి 214 మంది హాజరయ్యారు. పరీక్షలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గంపలగూడెం : మండలంలో 209 మంది విద్యార్థులకు 206 మంది విద్యార్థులు హాజరవగా, ముగ్గురు గైర్హాజరయ్యారు.

హిందూజా కళాశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
హిందూజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూజా కళాశాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. సంస్థ చైర్మన్ అశోక్ హిందూజా, మాట్లాడుతూ హిందూజా కళాశాలను డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మార్చే ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. హిందూజా ఫౌండేషన్ 2030 నాటికి 1 మిలియన్ విద్యార్థులను శక్తివంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తొలుత శరణార్థుల పిల్లల కోసం ఒక వినయపూర్వకమైన ప్రాథమిక పాఠశాలగా ప్రారంభమైందన్నారు. నేడు 6,000 మందికి పైగా విద్యార్థులతో, హిందూజా కళాశాల ఇప్పుడు డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. హిందూజా ఫౌండేషన్ ద్వారా గ్రూప్, రోడ్ టు స్కూల్, రోడ్ టు లైవ్లీహుడ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సూర్య ఘర్ సోలార్ విద్యుత్‌పై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యుత్ శాఖ వెలుగు శాఖ వారి ఆధ్వర్యంలో పిఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్‌పై అవగాహన, రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు అధ్యక్షత వహించి అందరికీ అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ గ్రామ సచివాలయ సిబ్బంది విద్యుత్ శాఖ ఇంజనీరు సిబ్బంది, వెలుగు ఎపిఎం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్తేశ్వరపురం (ముక్త్యాల) గ్రామంలో గల శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో దేవదాయ ధర్మదాయ శాఖ తరుపున దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు సహాయ సహకారాలతో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు ఆధ్వర్యంలో, జొన్నభట్ల కిషోర్ శర్మ యాజ్ఞీకంలో వైభవంగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రి పవళింపు సేవతో ముగిశాయి. ఈ శివరాత్రి ఉత్సవాల్లో దేవస్థానానికి యాత్రికులు జరిపించుకొనిన అభిషేకాలు ద్వారా రూ.86,950లు, దర్శనాల ద్వారా రూ.2,05,900లు, స్వామి వారికి సమర్పించిన కానుకలు ద్వారా రూ.3,00,100లు, లడ్డు ప్రసాదం ద్వారా రూ.1,10,500లు, కొబ్బరి చిప్పలు పోగుచేసుకొను లైసెన్సు ద్వారా రూ.57,500లు ఆదాయం సమకూరింది. సదరు ఉత్సవాలను విజయవంతం చేసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరు సురేష్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

బాధితులకు రూ.4 లక్షల ఎల్‌ఒసి అందజేత

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలో ఎన్జీవోస్ కాలనీకి చెందిన గుంటుపల్లి సౌమ్యతేజ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.4 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి (ఎల్‌ఒసి) పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీసీ రోడ్డుకు సైడ్ మార్జిన్లు ఏవీ..?

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని జనార్ధనపురంలో కొల్లారెడ్డి మోతిలాల్ రెడ్డి ఇంటి వద్ద ప్రారంభమై పెద్ద హరిజనవాడ వైపు వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణం పంచాయతీ నుండి 3.3 లక్షల నిధులతో 40 మీటర్ల పొడవు మిగులు రోడ్డును ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేశారు. సీసీ రోడ్డు నిర్మాణం చేయడమే కాకుండా రోడ్డు వెంట చేయవలసిన మార్జిన్ వర్క్ రోడ్డు కి ఇరువైపుల అలానే వదిలేసి చేతులు దులుపుకొన్నారు. సీసీ రోడ్లు నిర్మించారు కానీ పక్కన మార్జిన్ వర్క్ చేసి రోడ్డుకు ఇరువైపుల మట్టితో లెవల్ చేయాలి. కానీ ఎలాంటి నిబంధనలు పాటించకుండా వారికి ఇష్టం వచ్చిన రీతిలో రోడ్డుకు ఎత్తులో సీసీ రోడ్డు నిర్మాణం చేసి వదిలేసారు. సీసీ రోడ్డు పక్కభంగిగా వేయాలని, వాటి నిర్మాణాలకు శంకుస్థాపన అట్టహాసంగా చేసిన అధికారి మాత్రం ఈ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు తెలుస్తుంది. రోడ్డు సైడ్ మార్జిన్ లేక గ్రామస్తులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ సైడ్ మార్జిన్లు వేయించేలా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారులు వెంటనే స్పందించాలి:

గొట్రు ఎలీషారావు జనార్ధనపురం, పెద్దహరిజనవాడ

రోడ్డు మీద రెండు వాహనాలు వస్తే పక్కకు జరిగే పరిస్థితి లేదు. రోడ్డు మార్జిన్ లేక వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. రోడ్డుపైకి రావాలంటేనే భయమేస్తుంది. ఆ రోడ్డు వెంట ప్రజలు నడవాలి అంటే ప్రజలు జంకుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం:

సరిహద్దు ప్రసాదరావు జనార్ధనపురం పెద్ద హరిజనవాడ

నెలలు గడుస్తున్నా సీసీ రోడ్డు వెంబడి మట్టి పోయకపోవడంతో రోడ్డువెంట వెళ్లాలి అంటే ఇబ్బందిగా వుంది. అందరం ఇబ్బందులకు గురి అవుతున్నాం. ఎమ్మెల్యే ఈ విషయమై స్పందించి పంచాయతీ రాజ్ అధికారి మీద అలాగే సదరు కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకొని మార్జిన్ వర్క్ పూర్తి అయ్యేలా చూస్తారని కోరుతున్నాం.

ప్రముఖులు గొర్రెపాటి పార్థసారథి మృతి

పార్థసారథి (ఫైల్)

ప్రజాశక్తి - మోపిదేవి : పెదకళ్లేపల్లి గ్రామ పెద్దలు, గొర్రెపాటి పార్థసారధి (85) సోమవారం ఉదయం మరణించారు. గొర్రెపాటి పార్థసారధి మృతికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం సంతాపం ప్రకటించారు. మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి గ్రామ పెద్దలుగా, అపార జ్ఞాన సంపన్నునిగా, దానశీలిగా గొర్రెపాటి పార్థసారథి సమాజానికి చేసిన సేవ ఈ విషాద సమయంలో గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అమెరికా నుంచి సంతాప సందేశం

పార్థసారథి మృతి పట్ల ప్రవాస భారతీయులు, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ చైర్మన్ గొర్రెపాటి రంగనాధబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్, విజయా అకాడమీ కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా నుంచి ప్రవాస భారతీయులు, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ చైర్మన్ గొర్రెపాటి రంగనాధబాబు ఫోన్ ద్వారా వారి కుమారునితో మాట్లాడి సంతాపం తెలిపారు. పార్థసారధి తన సహచర విద్యార్థిగా తనతో కలిసి చదువుకున్నారని, ఆయనతో ఉన్న సాన్నిహిత్యం స్మరించుకున్నారు.

పరిశోధన నిమిత్తం భౌతికకాయం దానం

మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి గ్రామ ప్రముఖులు గొర్రెపాటి పార్థసారథి భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు దానం చేశారు. ఆదివారం రాత్రి పార్థసారథి మృతి చెందగా, ఆయన పార్థీవదేహాన్ని వారి కుమారుడు గొర్రెపాటి రమేష్ చంద్రబాబు మెడికల్ కళాశాలకు దానం చేశారు. నేత్రాల కార్నియాలను తాడిగడప ఎల్.వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు దానం చేయగా ఆసుపత్రి సిబ్బంది వచ్చి నేత్రాల నుంచి కార్నియాలు సేకరించి తరలించారు. భౌతిక కాయాన్ని ఇబ్రహీంపట్నం నిమ్రా మెడికల్ కళాశాల వారికి దానం చేశారు. అలాగే పార్థసారథి మృతికి సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు సంతాపం ప్రకటించారు. పార్థసారథి గణితంలో అపార అనుభవం కలిగిన మేధావి అని, ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు

డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ముద్రించిన డైరీని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ చేతుల మీదుగా సోమవారం కలెక్టర్ ఛాంబర్లో సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి రాము, తోట వరప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ రాంబాబు , రామారావు , పవన్, లోకేష్ , సురేష్ నాయక్, బాలాజీ, శ్రీనివాస్, కోటేశ్వరరావు , అబ్బాస్, రవి, అబ్దుల్ వాహబ్ ,నాగ శేషు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గుడివాడలో రోడ్ల సమస్యను ప్రత్యేకంగా గుర్తించాలని శాసనసభ వేదికగా విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల అభివృద్ధి లేకపోవడంతో గుడివాడ నియోజకవర్గంలో సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా గుడివాడ బైపాస్ రోడ్డు, గుడివాడ - పోలుకొండ, పోలుకొండ - ఇలపర్రు, గుడ్లవల్లేరు - ముదినేపల్లి, సిద్ధాంతం - పెద్దఎర్లగాడి, పెంజెంద్ర, తట్టివర్రు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయింపులో గుడివాడకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

సైన్స్‌లో రాణిస్తే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-గన్నవరం : సైన్స్ లో రాణించిన విద్యార్థు లకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు తెలిపారు. స్థానిక శ్రీమల్లికార్జున హైస్కూల్లో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాడివున్న సజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి శ్రీ మల్లికార్జున విద్యాసంస్థల యాజమాన్యం చేస్తున్న కృషిని ప్రశంసించారు. తొలుత ఈ ఎగ్జిబిషన్ రెడ్ క్రాస్ గన్నవరం శాఖ చైర్ పర్సన్ చిన్ని మాధవీ, జిల్లా సైన్స్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె. మాణిక్యాలరావుతో కలిసి వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలను పలు ప్రభుత్వ పాఠశాలలు, ఎన్జీటీఎఫ్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ముఖ్యంగా విద్యార్థులు ఆటోమేటిక్ విధానంలో తయారు చేసిన త్రీడీ ప్రింటర్, బ్లైండ్ స్టిక్, వాటర్ డిస్పెన్సర్, గ్యాస్ లీకు అలారమ్, స్ట్రీట్ లైట్ విధానం, ట్రాఫిక్ సిగ్నల్స్, రైన్ డిటెక్టివ్ అలారమ్, స్మార్ట్ డస్బిన్, రివర్ ఫ్లడింగ్ ఆలారమ్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వక్షశాస్త్రంలోని పలు నమూనాలు, మానవ శరీరంలోని అవయవాల పనితీరుకు సంబంధించిన నమూనా విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అద్భుతమైన సైన్స్ నమూనాలు తయారుచేసే విధంగా ప్రోత్సాహించిన పాఠశాల యాజమన్యం, ఉపాధ్యాయులను గన్నె అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎన్. చిన వెంకట్రాయుడు. ప్రిన్సిపాల్ డి. మాధవీలత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న విద్యార్థులు

ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఇంటర్ మీడియట్ బోర్డు అధికారి సాల్మన్ రాజు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 20,171మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19,873 హాజరయ్యారన్నారు. 298 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. అలాగే ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు.

విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - నాగాయలంక : అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో, నాగాయలంక ఎస్సై సమన్వయంతో నాగాయలంక జెడ్పి హైస్కూల్,స్కాలర్ స్కూల్ ప్రాంగణంలో మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం వంటి కీలక విషయాలపై తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో వ్యక్తపరిచారు. విద్యార్థులకు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆ లక్ష రూపాయలు ఏమైనట్లు..?

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలో మార్చి నెలకు సంబంధించి ఒకటో తేదీన సామాజిక పెన్షన్ పంపిణీ ప్రక్రియలో బ్యాంకులో డ్రా చేసిన సొమ్ము తాలూకు లక్ష రూపాయలు గల్లంతయినట్లు విశ్వస నీయంగా తెలిసింది. మోపిదేవి గ్రామపంచాయతీలో సచివాలయ సిబ్బంది గాని ఆర్ బి కే సిబ్బందిగాని ఆశ వర్కర్లు గాని మొత్తం 15 మంది వరకు లబ్ధిదారులకు సామాజిక పెన్షన్ సొమ్ము పంపిణీ చేస్తున్నారు. కాసేపట్లో పెన్షన్ పంపిణీ చేసే ప్రక్రియ మొదలుపెట్టడానికి ముందు డబ్బులు కోసం బ్యాగ్ ఓపెన్ చేసి చూసుకోగా 500 రూపాయలు సెక్షన్లు నాలుగు ఉండాల్సింది రెండే ఉన్నాయని సంబంధిత ఆర్బికే ఉద్యోగిని ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. తాను పొరపాటున నాలుగు కట్టలు తీసుకోకుండా 500 రూపాయల నోట కట్ట రెండే తీసుకుని ఉంటానని వాపోతున్నారు. అయితే బ్యాంకు నుంచి పెన్షన్ల తాలూకు డబ్బులు డ్రా చేసిన తర్వాత అందరికీ వారి వారి లబ్ధిదారుల లెక్క ప్రకారం నగదు ఇచ్చామని,నగదు తీసుకున్న ఉద్యోగులు సంతకం పెట్టారని,ఈ మొత్తం వ్యవహారాన్ని మానిటరింగ్ చేసే పర్యవేక్షణ అధికారి చెప్తున్నారు. ఇటీవల రెండు మూడు నెలలు ఓసారి కూడా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించడంతో పెన్షన్ తీసుకోకుండా ఉన్నవారి మిగులు డబ్బులను స్థానికంగా ఉండి పెన్షన్ తీసుకున్న వాళ్ళకి సర్దుబాటు చేశారు. దీంతో ప్రస్తుతానికి ఈ నెల నాకు పెన్షన్ డబ్బులు ఇవ్వలేదు అని కంప్లైంట్ చేసే వాళ్ళు ఎవరు లబ్ధిదారుల నుంచి లేకపోవడం గమనార్హం. అయితే ఈ రకంగా మిగిలిన సొమ్మును మార్చి 25 లోపు మళ్ళీ ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సి ఉంటుంది. మరి ఇంతకీ ఆ లక్ష రూపాయలు ఏమైనట్లు అనే దానిమీద సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జంగం స్వర్ణ భారతి పర్యవేక్షణలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఎవరి వాదనలు వాళ్ళు చెప్పున్నారు. కానీ లక్ష రూపాయలు ఏమైంది లెక్క తేలలేదు.

విద్యార్థినీకి బహుమతి అందజేస్తున్న దృశ్యం

బాలికలకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు

మహిళా సాధికారిక వారోత్సవాల్లో భాగంగా పోలీసులు తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం బాలికలకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, పితృస్వామ్య నిబంధనలను సవాలు చేయడంలో పురుషుల ప్రమేయం అవసరమని ఎస్ఐ తెలిపారు. లింగ సమానత్వం స్ఫూర్తిని జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆయన బహుమతులందజేశారు.

పైపులైన్లు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి - తిరువూరు :

మండలంలోని చిట్టేల గ్రామపంచాయతీ పరిధిలో పైపులైన్లకు మరమ్మతులు చేసి తాగునీరు సరఫరా పునరుద్ధరించారు. గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా పగిలిపోయిన పైపులైన్లకు మరమ్మతులు చేశారు. వచ్చే వేసవి కాలంలో గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ శ్రీనివాసరావు తెలిపారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న సిఐ చంద్రశేఖర్

హెల్మెట్ ధారణపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - మైలవరం :

మైలవరం పోలీస్, నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం సర్కిల్ సిఐ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించటం వల్ల ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది, రవీంద్ర టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విద్యార్థులు కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చేలా తల్లితండ్రులు ఉపాధ్యాయులు తగు శ్రద్ధ తీసుకోవాలని ఎల్‌విపిఇఐ వైద్యులు డాక్టర్ కృష్ణ ప్రియ సూచించారు. ఈ మేరకు విద్యార్థులు, వారి కంటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై సోమవారం నగరంలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగుస్తున్న సమయంలో, లక్షలాది మంది విద్యార్థులు తమ సంవత్సరాంత పరీక్షలకు సిద్ధపడుతున్న సమయంలో కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఎక్కువ గంటలు చదువుతూ ఉండే ఈ సమయం ఆందోళన, ఒత్తిడితో కూడుకున్నదన్నారు. సుదీర్ఘమైన అధ్యయన సెషన్లతో పాటు డిజిటల్ అభ్యాసం, స్క్రీన్ సమయం ఫలితంగా విద్యార్థులు కంటి అలసట బారిన పడుతున్నారన్నారు. పొడి కళ్ళు, తలనొప్పులు, చెదిరిన చూపు, మైగ్రేన్ల వంటి లక్షణాలు సర్వసాధారణ సమస్యలవుతున్నాయన్నారు. పరీక్షకు తయారవుతున్న సమయంలో కంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికి సామర్థ్యాన్ని పెంచడానికి, సమగ్రమైన ఒక కంటి పరీక్ష చేయించుకోవడం, 20-20-20 నిబంధన, ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్నదానిని 20 సెకన్ల పాటు చూడటం, తరచుగా రెప్పలు ఆర్పడం, వెన్నుముక సరైన భంగిమలో ఉంచడం, డిజిటల్ సాధనాన్ని పరిమితంగా ఉపయోగించడం, ఎయిర్ కండిషనింగ్ నేరుగా తగలకుండా జాగ్రత్త పడటం, బాగా వెలుతురు ఉన్న గాలి ప్రసరణ ఉన్న గదులలో కూర్చోవడం, శారీరిక శ్రమ నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం, తగినంత నీరు ఇతర, ద్రవాలు తీసుకోవడం వంటివి చేయాలని సూచించారు. దీంతో కంటి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.

పోలీసుల సౌజన్యంతో విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో పురుషుల పాత్ర-సాంప్రదాయ పితృస్వామ్య ధోరణులను ఎదుర్కొనే అవసరం అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో 70 మంది పాల్గొన్నట్లు చెప్పారు. సిబ్బందిలో గద్దల నాగేశ్వరరావు, ఎం.శ్రీధర్, త్రివేణిలు పాల్గొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముగ్గురు విజేతలను ప్రకటించినట్లు చెప్పారు. పల్లికంటి రమ్య, షేక్ సాలెహియా, పందిళ్ళ లాస్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకోగా, టి.దీపిక, కే.శామ్యూల్‌లను అదనపు ప్రతిభావంతులుగా గుర్తించారు. సదరు విజేతలకు ప్రోత్సాకాలను అందజేసినట్లు వివరించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆర్‌కె కళాశాలలో కెరీర్ కౌన్సెలింగ్‌పై సదస్సు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఏఐఎంఎల్ అండ్ డిఎస్ ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సెలింగ్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అనే అంశం పైన డిపార్ట్‌మెంట్‌లో చదువుతున్న విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కంద్రగుంట రామకృష్ణయ్య ఈ అంశంపై విద్యార్థులకు వివరంగా స్టూడెంట్ కెరీర్లో ఎలా సక్సెస్ అవ్వాలనే అంశంపై వివరించారు. దీనితోపాటు పర్సనాలిటీ డెవలప్మెంట్ ఇంపార్టెన్స్, ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు ఉండవలసిన లక్షణాలు గురించి తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎఐఎంఎల్ హెచ్ఒడి షేక్ షబాజ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.సాయిరాం, వివిధ డిపార్ట్‌మెంట్ హెడ్స్, ఫ్యాకల్టీ, విద్యార్థులు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ రామకృష్ణయ్య

5న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ పిలుపునిచ్చారు. 16 రోజుల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.అప్పారావు సెక్రటరీ జి.సురేష్ ఉపాధ్యక్షులు దేవుళ్ళ రత్నారావు, శ్రీను కోశాధికారి కృష్ణ వర్కర్స్ లక్ష్మణ్, నాగేశ్వరరావు, రాజు, నవీన్, నాగమణి, నూకరత్నం, సూర్య లక్ష్మీ,అప్పలమ్మ, నాగలక్ష్మి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న మహేష్

స్వాధీనం చేసుకున్న బెల్లపు ఊట

వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలో దిందిరాలపాడు గ్రామ శివారు మిట్టగూడం వద్ద గల 100 ఎకరాల చెరువు ఎడమ గట్టు వద్ద అక్రమ సారాయి తయారీకి బెల్లపు ఊట, బెల్లాన్ని ఉంచినట్లు తిరువూరు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం ప్రదేశానికి చేరుకొని వెయ్యి లీటర్ల బెల్లపు ఊట, 50 కిలోల బెల్లాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు.

ఉన్నత విద్యకు డాక్టర్ సందేశ్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 5 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్, డాక్టర్ సందేశ్ ఉన్నత చదువుల నిమిత్తం, అమలా పురం కిమ్స్ హాస్పిటల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఆర్థోపెడిక్) సీట్ సాధించారు. గత నెల ఫిబ్రవరి 28న రెడ్డిగూడెం పిహెచ్‌సి నుండి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సందేశ్ మాట్లాడుతూ, గత 5సంవత్సరాలుగా, తనకు సహకరించిన, రెడ్డిగూడెం మండల ప్రజలకు, మండల ప్రజాప్రతినిధులకు, స్టాఫ్‌కి, ఫీల్డ్ స్టాఫ్‌కి, ఆశలకు, ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

8న మున్సిపల్, పంచాయతీ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలోని ఉక్కు కళా వేదికలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సామినేని విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ మున్సిపల్ కార్మికులకు, గ్రామ పంచాయతీ కార్మికులకు విజయవాడలోని ప్రముఖ డాక్టర్లతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

పుస్తకాలు, పెన్నులు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని చింతలపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు పుస్తకాలు పెన్నులు సోమవారం అందజేశారు. గ్రామానికి చెందిన కారుమంచి మధు జ్ఞాపకార్థంగా కుమారుడు శ్రీకాంత్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను సర్పంచ్ చాట్ల దానయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు కారుమంచి సుబ్బారావు, పాఠశాల స్థల దాత కనకమేడల బుచ్చి సుందరరావు, ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు, సహోపాధ్యాయిని కె.రాధిక పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధంపై ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో సోమవారం భేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని సిడిపిఒ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే వారి కలలను సాకారం చేసుకునే అవకా శాలకు దూరం అవుతారని అన్నారు. అనంతరం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజనీజ్వాల, శారద, బీబీజాన్, అంగన్వాడీ కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

శ్రీనివాసులు గెలుపుపై హర్షం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పిఆర్టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు మూడో సారి ఘన విజయం సాధించడం పట్ల గంపలగూడెం పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు వరుసగా నేరెళ్ల రంగనాథ్, జిడుగు రమేష్ మరియు కార్యవర్గ సభ్యులు హర్షం తెలిపారు.

సర్వీసు ప్రొవైడర్ల ఆదాయం పెంపునకు చర్యలు

- మెప్మా ఎమ్‌డి తేజ్ భరత్

ప్రజాశక్తి-విజయవాడ : సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణతో పాటు మంచి ఉపాధి చూపించి, ఆదాయం పెంచుకోవడానికి పలు రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మెప్మా ఎండి తేజ్ భరత్ అన్నారు. స్థానిక గవర్నర్‌పేటలోని ఎలక్ట్రికల్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన ఆయన సర్వీసు ప్రొవైడర్లతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తేజ్ భరత్ మాట్లాడుతూ.. విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన మెప్మా, హెూమ్ ట్రయాంగిల్ అనే సంస్థ సంయుక్తంగా ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, గృహోపకరణాలు, రిపేరింగ్ సేవలకు, హెూమ్ ట్రయాం గిల్ అనే అప్ ద్వారా సర్వీసు ప్రొవైడర్లలో నైపుణ్యాన్ని, వారి సేవలను నగర ప్రజలకు అందించి, చక్కటి ఆదాయాన్ని పొందడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శిక్షణను పూర్తి చేసి, సర్వీస్ ప్రొవైడర్లను ఆన్ బోర్డ్ చేస్తారన్నారు. ఇప్పటివరకు 824 సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించా రన్నారు. వారి సేవలను అతి త్వరలో ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు.వారి ఆదాయాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 824 సర్వీస్ ప్రొవైడర్లను కేవలం శిక్షణ ఇవ్వటంతో పాటు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్ ను వారికి అంద చేశారని తెలిపారు. వారికి కేవలం ఉచితంగా శిక్షణ ఇవ్వటమే కాకుండా హెూమ్ ట్రయాంగిల్ అనే యాప్ లో ఉచితంగా ఆన్ బోర్డ్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి- తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలో ని సీతానగరం రైల్వే బ్రిడ్జి సమీపంలో గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని నదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పోలీసులు కళ్ళు కప్పి పరారయ్యారు. ఈ ఘటనకు సంబంధించి తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు మీడియాకు వివరాలు వెల్లడించారు. విజయవాడ వన్ టౌన్ విద్యాధరపురానికి చెందిన గుమ్మడి సాయికుమార్ మరో ఇద్దరు గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తనతో పాటు తమ సిబ్బంది అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ ని అదుపులోకి తీసుకొని అతని వద్దనున్న 1050 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సాయికుమార్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరచ నున్నట్లు తెలిపారు. ఉండవల్లికి చెందిన మహేష్, విజయవాడకు చెందిన కోటి పారిపోయినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ బత్తుల కళ్యాణ రాజ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, మంగళగిరి అర్బ్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ నేతృత్వంలో గంజాయి అమ్మకాలు చేసిన వారిపై కఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తాడేపల్లి ప్రాంతంలో వీటి అమ్మకాలపై గట్టిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అంతా గంజాయి మయం : తాడేపల్లి పట్నం తో పాటు అన్ని గ్రామాల్లో గంజాయి విచ్చలవి డిగా అమ్మకాలు సాగిస్తున్నారు. పోలీసులు ఇంత నిఘా పెట్టిన గంజా యి విక్రయితలు కొత్త కొత్త పద్ధతులు అమ్మకాలు సాగిస్తున్నారు. 42ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు దగ్గర, పేరెన్నిక గన్న ఓ కళాశాల వద్ద చాక్లెట్లు రూపంలో, సిగరెట్ల రూపంలో గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. దీన్ని కంట్రోల్ చేయటం పాఠశాలల యాజమాన్యానికి కూడా సాధ్యపడటం లేదు.

కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

90 రోజు దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

ప్రజాశ క్తి- తాడేపల్లి : న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎపి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు పట్ల నిర్లక్ష్యం తగదని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ సూచించారు. కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 90 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎం గురవయ్య, దానయ్య, సాంబయ్య, ఇస్మాయిల్, సుబ్బారావు కూర్చున్నారు. దీక్షలు ప్రారంభించిన స్టీవెన్ మాట్లాడుతూ యాజమాన్యం, పాలక ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఇచ్చినా మీ మేరకు కట్టుబడి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ కె భాష, వై సుబ్బారావు, ఆశీర్వాదం, ఇబ్రాయిల్, శారద, సార మ్మ, రమాదేవి, టి దుర్గా భవా ని, వేముల లక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి మంగళగిరి : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలో వివేకానంద విద్యాలయంలో సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యాలయంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను స్మార్ట్ సిటీ, డ్యాం, డైజెస్టివ్ సిస్టం, హైడ్రో ఎలక్ట్రిసిటీ, యానిమల్ హాబిటేషన్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, వివిధ రకములైన ప్రాజెక్టులు చూసి తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సైన్స్ అనేది మన రోజువారి జీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది. సర్ సివి రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా జాతీయ సైన్స్ దినోత్సవం ను జరుపుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ కెమిస్ట్రీ ఆవిష్కరణకు పెద్దపీట వేయాలి

- ఎఎన్‌యు ఇన్చార్జి విసి ఆచార్య గంగాధరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : భవిష్యత్తు అంతా గ్రీన్ ఎనర్జీ పై ఆధారపడి ఉండే అవకాశాలు ఉన్నాయని ఈ క్రమంలో గ్రీన్ కెమిస్ట్రీ కి పెద్దపీట వేయాల్సిన ఆవశ్యకత ఉందని ఇంచార్జి విసి ఆచార్య కే. గంగాధర రావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం లిస్థిరమైన అభివృద్ధి కోసం రసాయన శాస్త్రంలో ఇటీవలి పురోగతులలి అనే

అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్, రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎం. సుబ్బారావు అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా విసీ మాట్లాడుతూ భూమి ఆధారిత ఉత్పరకాలు, ప్రమాదకర పదార్థాలను గ్రీన్ కెమిస్ట్రీ ఉత్పత్తి చేయదన్నారు. ప్లాస్టిక్ ను బయోడిగ్రేడబుల్ పాలిమర్ల చే భర్తీ చేసినట్లయితే నాణ్యమైన జీవనానికి నాంది పలుకు వచ్చునని పేర్కొన్నారు. మనం వాడుకునే ఉత్పత్తులు , ఆహారంగా తీసుకునే ఏ ఉత్పత్తులైన బయోడిగ్రేడబుల్ గా ఉండాలని సూచించారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో సుస్థిర అభివృద్ధి ఒక్కటే దేశాభివృద్ధికి మార్గం అని అది మన బాధ్యతగా పేర్కొన్నారు. మన శరీరంలో జరిగే రసాయన ప్రతి చర్యలలో సమతుల్యతను కాపాడుకో వడానికి సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే.వీరయ్య మాట్లాడుతూ రసాయన శాస్త్రం ఇతర శాస్త్రాలకు కేంద్రం అని వివరించారు. అనంతరం సదస్సు డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ పునరుత్పాదక శక్తి , కార్బన్ క్యాప్చర్, సోలార్ సెల్స్ వినియోగంలో సుస్థిర అభివృద్ధిని వివరించారు. కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న టాంజానియా లోని యూనివర్సిటీ ఆఫ్ దోడోమా ప్రొఫెసర్ ఆచార్య ఎస్ బి నంబూరి మాట్లాడుతూ స్థిరమైన పునరుత్పాదక శక్తి కోసం సేంద్రియ సౌర ఘటాల రూపకల్పనలో గణన రసాయన శాస్త్ర పద్ధతులు, స్థిరమైన అభివృద్ధిలో పునరుత్పాదక శక్తి పాత్ర, గ్రీన్ కెమిస్ట్రీలో వివిధ రంగాలలో స్థిరత్వాన్ని సాధించడానికి కంప్యూటేషనల్ శక్తివంతమైన సాధన అని పేర్కొన్నారు. ఇండియన్ కెమికల్ టెక్నాలజీ భువనేశ్వర్ నుండి పాల్గొన్న ప్రొఫెసర్ డి. రాంబాబు, ఐఐసిటి సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కె .సురేష్ బాబు మాట్లాడుతూ సాంప్రదాయ ఔషధం, మూలిక ఔషధం, ఆహారం, పెస్టిసైడ్స్, సౌందర్య సాధనాలు, ఔషధాలలో సహజ ఉత్పత్తుల యొక్క వినియోగాన్ని వివరించారు. మూలిక ఔషధం యొక్క ప్రమాణీకరణ గురించి తెలిపారు. హైదరాబాదులోని నైపర్ నుంచి పాల్గొన్న శంకరయ్య ,మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కొచ్చిన్ కు చెందిన డాక్టర్ డాక్టర్ అనిత సి . కుమార్, సదస్సు కన్వీనర్ ఆచార్య డి. రామచంద్రన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఆర్. రమేష్ రాజు, విభాగం అధ్యాపకులు డాక్టర్ కే. బాలమురళీకృష్ణ ,ఇన్చార్జి ఓఎస్డి ఆచార్య ఆర్వీ ఎస్ఎస్ఎన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆయాశాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తూ పన్నుల వసూలు చేస్తూ వియంసి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆయాశాఖాధిపతులు, సచివాలయ సిబ్బందితో కమిషనర్ సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయాశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, నగర ఆర్థిక పరిస్థితితో పాటు ప్రజలకు పలు రూపాల్లో సేవలను అందించాలని కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలను అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బంది లేని రీతిలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎంఎస్ఎంఇపై యుబిఐలో అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక వన్‌టౌన్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్‌లో సోమవారం ఎంఎస్ఎంఇ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించి, బ్యాంక్ పాత్ర, కొత్త ఎంఎస్ఎంఇ కస్టమర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ బ్రాంచ్ రీజనల్ హెడ్ మువ్వల శ్రీధర్ తొలుత స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమయింది. డిప్యూటీ జోనల్ హెడ్ ఎం.ఎస్. రామారావు ఔట్ రీచ్ క్యాంపును నిర్వహించడంలోని హేతుబద్ధత, అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముంబై సెంట్రల్ ఆఫీస్ చీఫ్ జనరల్ మేనేజర్ బిజు వాసుదేవన్ తన ముఖ్య ప్రసంగంలో, సమర్థత, సామర్థ్యం గురించి, భారత ఆర్థిక వ్యవస్థలో అవి పోషిస్తున్న పాత్ర గురించి మాట్లాడారు. కార్యక్రమానికి డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది ఎంఎస్ఎంఇ రుణగ్రహీతలకు మంజూరు పత్రాలు అందచేశారు.ఈ సమావేశానికి విజయవాడ నలుమూలల నుంచి 150 మందికి పైగా ఎంఎస్ఎంఇ వ్యవస్థాపకులు , వివిధ శాఖల మేనేజర్లు హాజరయ్యారు.

తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి మంగళగిరి : హైదరాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం నందు మార్చి 1,2 తేదీల్లో నిర్వహించిన 13వ ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో మంగళగిరి ఈగల్ మార్షల్ ఆర్ట్స్ క్లబ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు కోచ్ చిల్లపల్లి నరేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం మంగళగిరిలో ఆయన మాట్లాడుతూ పోటీల్లో 10మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో సబ్ జూనియర్స్ విభాగంలో కే. నాగ మణికంఠ వెండి పతకం, కాజ గ్రామానికి చెందిన బి. జస్విత, ఎస్. జయ శ్రీకర్ రెడ్డి, ఐ.లికితాక్షర్, ఈ. ధీరజ్, యూ. ధనుష్ కుమార్ లు రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరికి కాజలోని ఈగల్ మార్షల్ ఆర్ట్స్ కార్యాలయంలో మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. మాస్టర్ నరేంద్ర మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరూ 8నుండి12 సంవత్సరాల లోపు పిల్లలని అన్నారు. తొలిసారిగా ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని వెండి, రజత పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

గొట్టుముక్కలలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గొట్టుముక్కలలో రోడ్డుపైనే మురుగు, అనే శీర్షికన సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో కథనం వెలువడింది. ఈ కథనానికి పంచాయితీ రాజ్ అధికారులు, గ్రామ పంచాయితీ పాలక వర్గం స్పందించింది. గ్రామ సర్పంచ్ తుల్లిమిల్లి రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమరనాధ్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి వనిత పర్యవేక్షణలో సిబ్బంది గ్రామంలో పారిశుధ్య కార్యక్లమాలు చేపట్టారు. ధనలక్ష్మి కాలనీ వద్ద రోడ్డు పక్కన ఉన్న చెత్తాచెదారాన్ని పొక్లైన్‌తో సోమవారం తొలగించడం ప్రారంభించారు. ధనలక్ష్మి కాలనీ వద్ద కంచికచర్ల వెళ్లే రోడ్డుకు ఒకవైపున ఉన్న చెత్తాచెదారాన్ని మరోవైపు ఉన్న మురుగును పొక్లైన్‌తో తొలగించారు. గ్రామంలో రోడ్ల వెంట ఉన్న చెత్తా చెదారం తొలగించారు.

కెబిఎన్‌లో మహిళా వారోత్సవాలు ప్రారంభం

కాన్వాస్ ఆఫ్ ఛేంజ్ పేరుతో వినూత్న ప్రయోగం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళా సాధికారత... మానవ సాధికారత... ఆదిశక్తికి మరోరూపం మహిళ... మహిళ లేని లోకం వెన్నెల లేని రాత్రి... అంటూ వందలాది విద్యార్థినులు, మహిళలు ఒక్కటై నినాదాలు చేశారు. కెబిఎన్ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'కాన్వాస్ ఆఫ్ చేంజ్' పేరుతో ఓ వినూత్న ప్రయోగానికి కళాశాల శ్రీకారం చుట్టింది. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యానర్ మీద మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు మహిళా సాధికారత గురించి నినాదాలు, తమ ఆలోచనలు రాశారు. సృష్టి కర్త బ్రహ్మను సృష్టించింది కూడా మహిళే, మహిళ వంటింటి కుందేలు కాదు విజ్ఞాన దేవత అంటూ పలువురు విద్యార్థినులు రాసిన నినాదాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మహిళని గౌరవించడం, వారికి అండగా నిలబడటం ప్రతి పురుషుడి ప్రాథమిక బాధ్యత అన్నారు. తమ విద్యా సంస్థల్లో మూడువేల మందికి పైగా విద్యార్థినులు చదువుతున్నారని, వారందరి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అనంతరం ఉమెన్ స్టడీ స్ సెంటర్ సమన్వయకర్త శ్రీదేవి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఉమెన్ స్టడీస్ సెంటర్ సభ్యులు వనమాదేవి, జి.సీతారత్నం, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రీడలను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, క్రీడాకారులకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్ లీడ్ కన్సల్టెంట్ ఎమ్.వంశీని సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఏపీలో క్రీడల అభివద్ధికి సీఎస్ఆర్ నిధులు సమకూర్చేందుకు మల్టీనేషనల్ కంపెనీలు, పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులకు పిలుపునిస్తున్నామన్నారు. ఏపీలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఇన్ఫోసిస్ నుంచి సిఎస్ఆర్ నిధులను కేటాయించి క్రీడల అభివృద్ధికి సహకరించాలని కోరారు. క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, క్రీడలతోనే రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప జేయవచ్చన్నారు. ఈ సందర్భంగా సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరుతూ శాప్ చైర్మన్ వినతిపత్రం అందజేశారు. దీనిపై ఇన్ఫోసిస్ లీడ్ కన్సల్టెంట్ సానుకూలంగా స్పందిస్తూ క్రీడల అభివృద్ధికి తమవంతు సాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల శాప్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

బార్బీక్యూలో మటన్ ప్రియులకు ప్రత్యేక ఉత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మటన్ ప్రియుల జిహ్వా చాపల్యాన్ని తీర్చేందుకు బార్బీక్యూ నేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 'లజీజ్–ఈ–గోశ్త్' పేరుతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించామని బార్బీక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ సీడీవో మాన్సూర్ మెమోన్, ఆంధ్ర హెడ్ నరేష్ నాయుడు తెలిపారు. సోమవారం విజయవాడ బందరు రోడ్డులోని ఎల్ఈపీఎల్ సెంట్రల్ మాల్ లోని బర్బిక్యూ నేషన్ లో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫుడ్ ఫెస్టివల్ మార్చి 3 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ విందులో మటన్ ప్రియులకు అరుదైన వంటకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విందు మటన్ మారగ్ సూప్తో ప్రారంభమవుతుందన్నారు. స్టార్టర్స్‌లో ఖీమా కలేజి, మటన్ ఖీమా పావ్, గలౌటీ కబాబ్, మటన్ శేఖావతి సీఖ్, మటన్ రాన్ వంటి స్పెషల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధాన వంటకాలలో మదువైన మసాలాలతో హైదరాబాదీ మటన్ హలీం, నిహారి గోశ్త్, షాహీ మటన్ ఖోర్మా, హైదరాబాదీ జాఫ్రాని మటన్ దమ్ బిర్యానీ వంటి రుచులను ఆస్వాదించవచ్చని తెలిపారు. ఈ విందును అత్యంత మధురంగా ముగించేందుకు ఫ్రూట్ కస్టర్డ్ (పాలు, కస్టర్డ్ పౌడర్, తాజా పండ్లతో చేసిన క్రీమీ డెజర్ట్), షీర్ ఖుర్మా (తాజా పాలతో, సేమియాతో తయారైన సంప్రదాయ స్వీట్) వంటి రుచికరమైన మిఠాయిలు కలవన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన కేసర పిస్తా కుల్ఫీ, హనీ ఆల్మండ్ అండ్ డేట్స్ కుల్ఫీ వంటి కుల్ఫీలు ఈ విందుకు మరింత విశిష్టతను ఇస్తాయన్నారు. బార్బీక్యూ నేషన్ ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ.. రెస్టారెంట్ మంత్రముగ్ధంగా అలంకరించబడిందన్నారు. ఈ ఫెస్టివల్ అనుభూతిని పెంచేందుకు థీమ్‌కు అనుగుణంగా వేషధారణలో ఉన్న సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వినోద కార్యక్రమాలు కూడా భోజన అనుభూతిని మరింత ఆనందదాయకంగా మార్చుతాయని తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా అతిథులకు విభిన్నమైన, తాజాదనంతో కూడిన డైనింగ్ అనుభూతిని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. మా ప్రత్యేక వంటకాలను కొనసాగిస్తూ మటన్ ప్రియులకు ఓ కొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మరిన్ని వివరాలు, రిజర్వేషన్ కోసం https://www.barbequenation.com సంప్రదించాలని కోరారు.

'లజీజ్-ఈ-గోశ్త్' ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

'బాలల పార్లమెంట్'లో సృతనాత్మకత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ గృహ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో నగర బాలల పార్లమెంటును విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం మరింత సమ్మిళితమైన, సమానమైన సమాజాన్ని సృష్టించడానికి వివిధ మార్గాలను చర్చించడానికి 10 కేంద్రాల నుండి పిల్లలను ఒకచోట చేర్చింది. ఈ సమావేశంలో, యువ పార్లమెంటేరియన్లు సామాజిక, ఆర్థిక, విద్యా అసమానతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. వారి దృక్పథాలను పంచుకున్నారు. ఆచరణీయ పరిష్కారాలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా నగర బాలల పార్లమెంటు ప్రధానమంత్రి కె.శ్వేత బాలల పార్లమెంటు గురించి మాట్లాడారు. అది వారిని సామాజిక బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎలా ప్రేరేపించిందో వారికి ఎలా సహాయపడిందో కూడా ఆమె తెలిపారు. చేరిక, గౌరవం, దయను ప్రోత్సహించే విధానాలను రూపొందిద్దాం అని కూడా ఆమె అన్నారు. సామాజిక వివక్షను తొలగించడం, సమ్మిళిత పాలన, ప్రాతినిధ్యం వంటి వారి ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యలను ఎత్తి చూపేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి ఎస్‌సిపిసిఆర్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి బాలల పార్లమెంట్ నిర్వహించటం ఎంతో అవసరం అన్నారు. దీని ద్వారా పిల్లలు ఎన్నో విషయాలు కొత్తగా నేర్చుకుంటారని తెలిపారు. చిల్డ్రన్ ఆఫీసర్ జాన్సన్ మాట్లాడుతూ బాలల పార్లమెంట్ ద్వారా పిల్లల సమస్యలు పరిష్కరించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. అనంతరం నగర ప్రముఖులు గోడే ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు తమ స్థాయిలో తాము ప్రశ్నించటం నేర్చుకోవాలంటూ పిల్లలు తమకు జరిగే అన్యాయాన్ని అసమానతల గురించి గట్టిగా ప్రశ్నించాలని నేర్పించారు. నవీన్ కుమార్ హైకోర్టు అడ్వకేట్ మాట్లాడుతూ పిల్లలు ఇంకా ఎన్నో ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. చెడు సావాసాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లు నేర్చుకుని మంచిగా చదవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ లైన్ మాధవరావు, సిటీ కోఆర్డినేటర్ లోలిత టోపో, కోఆర్డినేటర్స్ అంజనా, జ్యోత్స్న రాణి, ట్యూషన్ మెంటార్లు, పిల్లలు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న దృశ్యం

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి అవార్డు ప్రదానం

ప్రజాశక్తి మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి కళాశాలలో ఎంబిఎ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆదిశేషారెడ్డికి ప్రతిష్టాత్మక ఎంఎస్ కన్వెన్షన్ థీమ్ అవార్డు ప్రధానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు సోమవారం తెలిపారు. 35వ అంతర్జాతీయ సదస్సు మీరట్‌లో జరిగిందన్నారు. జ్యోతిరావు పూలే యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ పరాగ్ కాల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారన్నారు. ఆదిశేషారెడ్డిని కాలేజ్ యాజమాన్యంతో పాటు ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

ఎస్‌సి, ఎస్‌టి నివాస ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : 61 డివిజన్ దేవినేని గాంధీపురంలోని ఎస్‌సి, ఎస్‌టి నివాస ప్రాంతాలను అభివద్ధి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర నాయకులు చింతల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యాన స్థానిక ప్రజలతో సమావేశం జరిగింది. మెలికె శీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చింతల శ్రీనివాస్, జి.అరుణ పాల్గొన్నారు. అనంతరం 11 మందితో ఏరియా కమిటీని ఎన్నుకున్నారు.

అప్పుచెల్లించాలని వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - మైలవరం : తమ్ముడు చేసిన అప్పును చెల్లించాలంటూ అన్నపై దాడి చేయడంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని గణపురంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గణపవరం గ్రామానికి చెందిన వేముల గంగరాజు తమ్ముడు అంకరాజు గ్రామానికి చెందిన కొండయ్య వద్ద రూ.30 వేలు అప్పుగా తీసుకున్నాడు. చేసిన అప్పు అంకరాజు చెల్లించడం లేదు. గంగరాజు రెడ్డిగూడెం మండలం నుంచి వెలగలేరు వరకు రాత్రి వేళల్లో టిప్పర్లలో మట్టిని తరలిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న కొండయ్య లారీలను అడ్డుకున్నాడు. తనకివ్వాల్సిన బాకీ డబ్బులు చెల్లిస్తేనే టిప్పర్‌ను తీసుకువెళ్లాలని అడ్డుపడ్డాడు. సమాచారం అందుకున్న యజమాని గంగరాజు సంఘటన స్థలానికి చేరుకున్నాడు. ఇరువురి మధ్య మాట మాట పెరిగి గొడవకు దారి తీసింది. కొండయ్య గంగరాజుపై రాడుతో దాడికి దిగడంతో గంగరాజు తలకు తీవ్ర గాయం అయింది. క్షతగాత్రుని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.